# మనసు - మమత

- వలివేటి నాగచంద్రావతి

తూర్పు వైపు కిటికీలోంచి ఆకాశం తెల్లబారుతోన్న ఛాయలు కనిపిస్తున్నాయి. అందుకోసమే కాచుకునున్నట్లుగా పక్కమీద చివాలున లేచి కూర్చుంది కమలమ్మ.

క్రితంరోజుకీ ఈవేళ్టికీ ఎంత తేడా! నిన్నటిదాకా నిద్రలేవగానే ఎంతో నిస్పృత్తువగా నిరుత్సాహంగా 'మళ్ళీ తెల్లారిందా భగవంతుడా' అనిపించేదావిడకి. ఈరోజలా కాదు. ఏళ్ళ తరబడి మనసులో పేరుకున్న నిర్లిప్తతని ఏదో శక్తి ఎగరగొట్టేసి ఉత్సాహాన్ని ప్రేరేపిస్తోంది.

'ఈరోజే సోనా తల్లి వచ్చేది' సంభ్రమంగా అనుకుంది కమలమ్మ.

సోనా పేరు తలుచుకోగానే మెడ చుట్టూరా చుట్టిన రెండు చిట్టిచిట్టి చేతుల మృదుస్పర్శ అనుభవంలోకి వస్తోన్న అనుభూతి. పులకరించిపోయింది కమలమ్మ. లేచి కూర్చోవటంవల్ల ఒళ్ళోకి జారిన శాలువాని మృదువుగా పైకి లాక్కుని ఆప్యాయంగా చెంపలకు హత్తుకుంది ఆమె.

ఆ శాలువా సోనాది. పదేళ్ళక్రితం సోనా విదేశాల్లో ఉన్న తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళిపోతూ దాన్ని కమలమ్మకిచ్చింది 'నువ్వు కప్పుకో ఆయమ్మా' అంటూ. కమలమ్మ దాన్ని ఎంత అపురూపంగా చూసుకున్నదంటే ఇప్పటికీ ఆ శాలువా చిరగలేదు. రంగు మాయలేదు.

శాలువాని భద్రంగా మడతపెట్టి మంచం దిగింది కమలమ్మ. ఒంటరి పక్షి ఆవిడ. ఇంట్లో చక్కబెట్టాల్సినవంటూ పెద్దగా ఏముంటాయ్ - గంటలో బయటకువచ్చి తలుపుకి తాళం వేసింది.

"ఇంకా పూర్తిగా తెల్లారనేలేదు. అప్పుడే పన్లోకి బయల్దేరినావేంటి పెద్దమ్మా" పక్కింటి సావిత్రి వాకిట్లో కల్లాపి జల్లుతూ పలకరించింది.

"సోనా తల్లి వచ్చేదివ్వాళే" ఆగకుండానే సమాధానం చెప్పింది కమలమ్మ.

ఆవిణ్ణి నాలుగడుగులు ముందుకెళ్ళనిచ్చి "ఆళ్ళ మనవరాలు ఆళ్ళింటికొస్తూంటే ఈవిడకెందుకంట అంత ఆత్రం. ఇంకా గేటు తలుపన్నా తెరిచుండరు అయ్యగారింట్లో. ఏళ్ళు పైబడేకొద్దీ ఈవిడకి చాదస్తం ఎక్కువయిపోతోంది" విసుగుకి కాస్త నిరసన జోడించి అంది సావిత్రి.

అక్కడే అరుగుమీద కూర్చుని నిద్రా బద్ధకం వదుల్చుకుంటున్నాడు సావిత్రి పెనిమిటి రాఘవ. భార్య మాటలు అంతగా నచ్చలేదతనికి. "అలా అనమాకే. సోనాని కన్నది పరిమళమ్మగారే కానీ ఆ నిమిషంనుంచీ ఆ బిడ్డని సాకిందీ విదేశాలకి వెళ్ళిపోయేదాకా పెంచిందీ ఈ పెద్దమ్మేనంట - మా అయ్య చెప్పేవాడు. ఆ మమకారం ఉండదా ఏంటి?" అన్నాడు నొచ్చుకుంటూ.

మగని సమర్థింపు సావిత్రికి నచ్చలేదు. "ఆళ్ళు ఆవిణ్ణి జీతానికి పెట్టుకున్నారు. వాళ్ళేపని అప్పగిస్తే ఆ పని చెయ్యాలి. ముసలోళ్ళ కాళ్ళూ నడుమూ నొక్కమంటే నొక్కాలి. పసోళ్ళ మూతీ ముక్కూ తుడవమంటే తుడవాలి. ఆళ్ళవసరం ఆళ్ళది. మనవసరం మనది. అక్కడితో సరి. మధ్యన ఈ అభిమానాలేంటి. ఏళ్ళ తరబడి మర్చిపోకుండా ఈ కలవరింతలేంటి - విడ్డూరం కాకపోతే" అంది మూతివిరుస్తూ.

సావిత్రి అన్నట్టుగానే కమలమ్మ పనిచేసే లాయరు రావుగారి ఇంటిగేటు తాళం ఇంకా తీయలేదు. మూసి ఉన్న ఆ గేటు పక్కన గట్టుమీద కూర్చుంది కమలమ్మ. కళ్ళు తిప్పిచూస్తే గేటు వెనకనుంచి లాయరుగారి భవనం గంభీరంగా కనిపిస్తోంది.

'నేను ఈ ఇంటి పనిమనిషినా? ఉహు- ఎవరేమన్నా అనుకోనీ... తను ఈ ఇంటి మనిషి. తనకి అన్నీ ఈ ఇళ్లే'



కళ్ళు చెమ్మగిల్లాయి కమలమ్మకి.

★ ★ ★

దాదాపు పదహారేళ్ళక్రితం డాక్టరు అరుణకుమారి వెంట ఆమెకు హెల్పర్‌గా మెడికల్ కిట్ తీసుకుని ఈ ఇంట్లో అడుగుపెట్టింది కమలమ్మ. డాక్టరుగారికి ట్రెయిన్డ్ నర్సులమీద కంటే కమలమ్మ నేర్పూ ఓర్పులమీదే నమ్మకం ఎక్కువ.

లాయరు రావుగారి అమ్మాయి పరిమళకి డెలివరీ టైము. తొలిచూలు. పొద్దుటినుంచీ నొప్పులొస్తున్నాయ్. కానుపుకి ఆస్పత్రికి వెళ్ళే ఆనవాయితీ లేదట వాళ్ళకి. ఇంట్లో రావుగారి తల్లి ఉంది. ముసలావిడ. ఇప్పటికీ ఇలాటి వాటికి ఇంట్లో ఆవిడమాటే చెల్లుబాటు.

పరిమళని చూస్తే ఏడు మల్లెపూల ఎత్తు. అతి సుకుమారి. తొమ్మిదినెలలు కడుపులో బిడ్డని మోయటమే ఆశ్చర్యం. కాకపోతే ఇంతవరకూ ఏ కాంప్లికేషన్సూ లేవు. డాక్టరు అరుణకుమారి రావుగారికి దగ్గర బంధువు. పరిమళని నెలతప్పిన దగ్గర్నుంచీ చెకప్ చేస్తూనే ఉంది. నార్మల్ పొజిషన్. అంచేత ఇబ్బందే అయినా ఇంట్లో కాన్పు చేయటానికి ఒప్పుకుంది.

రాత్రి ఒంటిగంటకు శిరస్సోదయమయింది. చిన్న కత్తిరింపుతో తల్లిబంధం నుంచి బిడ్డని వేరుచేసి చాచిన కమలమ్మ చేతుల్లో ఉంచి "జాగ్రత్త" అంది డాక్టరు.

అప్పుడే భూమ్మీదకు జారిన పసినిసుగును తొలిగా చేతుల్లోకి తీసుకున్న ప్రతిసారీ అదోలాంటి తన్మయత్వం అనుభవిస్తుంది కమలమ్మ. ముప్పై అయిదేళ్ళ కమలమ్మ అప్పటివరకూ మాతృత్వపు మాధుర్యాన్ని చవిచూడలేదు. ఇక ఆ అవకాశమూ లేదు. తాగుబోతు భర్త లివరు క్యాన్సరుతో మరణించి అయిదు సంవత్సరాలైంది. బతికి ఉన్నన్నాళ్ళూ అతగాడామెకు చూపించిన నరకం ఎలాంటిదంటే మగవాడితోడి సాంగత్యమంటేనే విరక్తి కలిగిపోయిందామెకి, ఆ చిన్న వయసులోనే. అన్ని కోరికలనూ తృణీకరించగలిగింది కానీ చంటిబిడ్డల్ని చూడగానే కెరటంలా ఎగిసిపడే హృదయాన్ని మాత్రం కట్టడి చేసుకోవటం చేతకావటం లేదు కమలమ్మకి.

పురిటిరోజున "ఇక్కడంతా ఓకే. ఇక నీ అవసరంలేదిక్కడ. ఆస్పత్రికి వచ్చెయ్" అన్నారు డాక్టరు అరుణ. కమలమ్మ మొహం పాలిపోయింది.

'ఎంత తృప్తిగా గడిచాయి ఆ పదిరోజులూను. పురిట్లో పరిమళకి వేలు కదపలేనంత నీరసం. పురిటిగదికి ఇతరులెవ్వరూ రాకూడదు. పాప ఈ పదిరోజులూ కమలమ్మ ఒళ్ళోనే ఉంది. ఆ పసిబిడ్డకి తనే పాలు పట్టింది. లాల పోసింది. భుజాన వేసుకుని చిచ్చి కొడుతూ నిద్రపుచ్చింది. నిద్దట్లో పాప నవ్వులపువ్వులు విరజిమ్మినప్పుడూ ఎవరో బెదిరించినట్టు బిక్కమొహం పెట్టి వెక్కినప్పుడూ ముగ్ధురాలయి చూసింది. అమ్మతనం నోచని తనని కనికరించి ఈ వరమందించినందుకు భగవంతుడికి పదేపదే కృతజ్ఞతలు చెప్పుకుంది. ఆమె పాలిటికి ఆ పదిరోజులూ ఓ మధురస్వప్నం.

నిట్టూర్చింది కమలమ్మ. 'ఈ కల కరిగిపోకుండా ఉంటే ఎంత బాగుండును.'

గమ్మత్తేమిటంటే, ఏ దేవతలో ఆమె విజ్ఞప్తి

విన్నారల్లే ఉంది- "పరిమళ ఇంకా పూర్తిగా కోలుకోలేదు. తను వెళ్ళేదాకా పాపని చూసుకునేందుకు నిన్నిక్కడ ఉంచమంటున్నారు మా మాణిక్యాంబ అత్త. ఏమంటావ్?" అంటున్నారు డాక్టరు అరుణ తిరిగివస్తూ.

చీరలు మడిచి చేతిసంచిలో పెట్టుకుంటున్న కమలమ్మ తన చెవుల్ని తానే నమ్మలేకపోయింది.

"ఉంటావా మరి?" డాక్టరుగారు రెట్టించి అడిగాక కానీ ఈ లోకంలోకి రాలేదు. 'రోగి కోరుకున్న పత్యమే వైద్యుడూ చెప్పినప్పుడు కాదనేదేముంది.'

రావుగారింట్లో ఆమె స్థిరపడ్డానికలా బీజం పడిందారోజున.

★ ★ ★

నెల్లోపల పాపాయికి బారసాల వైభవంగా జరిపారు. 'స్వర్ణ' అని నామకరణం చేశారు. బియ్యంలో దిద్దకపోయినా మెత్తగా హాయిగా పిలుచుకోటానికి 'సోనా' అన్న పేరు ఖాయం చేశారు. పరిమళ భర్త అరవింద్. ఢిల్లీలో ఉద్యోగమతనికి. బారసాల చేసుకుని తనతోబాటే భార్యాబిడ్డల్ని తీసుకువెళ్ళిపోదామనుకున్నాడు. కానీ గంటసేపు పీటలమీద కూర్చున్నందుకే వేలాడిపోయిన పరిమళని చూసి ఆ ఉద్దేశం మార్చుకున్నాడు అతను.

మూడోనెలన కాదు- అయిదోనెల వచ్చేవరకూ పరిమళని పుట్టింట్లోనే ఉంచాలని నిర్ణయమైపోయింది. ఆ వరసలోనే కమలమ్మ ఉద్యోగం కూడా పొడిగించబడింది. ఉద్యోగమా అది - ఇష్టమైన వంటకం కొసరి కొసరి విస్తట్లో మరికాస్త వడ్డించటం కాదూ!

రావుగారు ఊర్లో పేరుమోసిన లాయరు. రెండుచేతులా సంపాదన. అంత కీర్తి ఐశ్వర్యమూ ఉన్నా- ఆయనగ్గానీ, ఆ ఇంటి ఇల్లాలు మాణిక్యాంబగారిగ్గానీ దర్పమన్నది లేదు. ఇద్దరూ చాలా సౌమ్యులు. సంస్కారమున్నవాళ్ళు. కమలమ్మని తమలో ఒకరిగా చూసేవాళ్ళు. వాళ్ళబ్బాయి రామచంద్ర. అతనూ లాయరే. తల్లిదండ్రుల నెమ్మది రాలేదతనికి. చిర్రుబుర్రులాడుతూనే ఉంటాడు. కోడలు సంఘమిత్ర. వాళ్ళ తాతగారు ఓ జమీందారు దగ్గర దివానుగా పనిచేశారట. ఆ దాబుసరి ఇప్పటికీ చూపిస్తూ ఉంటుంది. పిల్లలున్నారు. వాళ్ళదేముంది, అశుభం శుభం తెలీనివాళ్ళు. తల్లి పిలవమన్నట్టు కమలమ్మని 'ఆయా' అని పిలిచేవాళ్ళు.

ఎవరెలాంటి వాళ్ళయినా కమలమ్మకి పట్టింపులేదు. ఆవిడ లోకం పరిమళ, పాపాయి. పరిమళ కమలమ్మంటే చాలా ప్రసన్నంగా ఉంటుంది. సోనా బాధ్యత నిష్పూచీగా ఆమెకి వదిలి నిశ్చింతగా ఉంటుంది. అది చాలు కమలమ్మకి.

పురిటి మంచం నుంచి పాపని బయట గదుల్లోకి మార్చటమైతే మార్చారుగానీ పరిస్థితి మాత్రం యథాతథంగానే ఉంది. పావుగంట పాపాయిని ఒళ్ళో పడుకోబెట్టుకుంటే ఇప్పటికీ పరిమళకి వెన్ను లాగేస్తుంది. కాళ్ళు గుదుళ్ళు పట్టేస్తాయి. "కమలమ్మా, పాపాయిని ఎత్తుకుందూ" అంటుంది.

మాణిక్యాంబగారికయితే వంటా వార్పూ, పూజా పునస్కారం... అందరి అవసరాలూ సమయానికి తీరుతున్నాయా లేదా అని చూసుకోవటంలోనే క్షణం తీరికుండదు. ఆ సతమతంలోనే మధ్యమధ్య సోనా ఉన్న గదిలోకి తొంగిచూస్తారు. 'నా బంగారమా', 'నా చిట్టితల్లీ' అని ముద్దులాడతారు. 'పాలు సరిగా తాగుతోందా? నిద్రపోతోందా?' అని వివరమడుగుతారు. వెళ్ళిపోతారు. సంఘమిత్ర అంటే ముట్టనట్టుంటుంది. ఎప్పుడో ఓసారి లాంచనంగా దగ్గరకొచ్చి బుగ్గతట్టి ఓ ముద్దు విసురుతుంది. పిల్లల్ని కూడా అట్టే సోనా దగ్గరకి రానీదు. చదువులు చెడతాయంటుంది. ఇంకో తిరుగులేని సాకు- పాపకి ఇన్‌ఫెక్షన్లు సోకుతాయంటుంది.

ఏ కారణాలయితేనేం, ప్రస్తుతం సోనా



కమలమ్మకే పూర్తిగా సొంతం.

సోనాకి నాలుగోనెల నిండుతోంది. కొద్దిగా ఒళ్ళుచేసి రబ్బరుబొమ్మలా తయారయింది. కళ్ళు నిలిపి కమలమ్మకేసి చూసి నవ్వుతోంది. రోజురోజుకీ సోనా తోడి అనుబంధం బలపడిపోతోంది ఆమెకి. 'రేపో మాపో పాప వెళ్ళిపోతుంది. వద్దు, అభిమానం పెంచుకోకూడదు. తనిక్కడున్నది పాప సంరక్షణ కోసం. ఆ డ్యూటీని యంత్రంలా చేసుకుపోవాలంతే' అనుకుంటుందామె. కానీ ఈ మనసుందే- చాలా చెడ్డది. ఆ యంత్రాన్ని కూడా మెత్తన చేసేస్తోంది. పాపకోసం ఏ పనిచేయబోయినా దానికి తెలీని మమకారాన్ని అద్దేస్తోంది.

★ ★ ★

ఆమె భయాల్ని దూరంచేస్తూ పరిమళ ప్రయాణం మరోసారి వాయిదాపడింది. అరవింద్ స్టేట్స్‌కి వెళ్ళాడు. ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న అవకాశం అది. రెండునెలలు తిరక్కుండా పరిమళకీ వీసా వచ్చేసింది.

సోనాకి రాలేదు. అందుకు ఎన్నో కారణాలు, అభ్యంతరాలు. ముఖ్యంగా ఏవేవో అవాంతరాలవల్ల చేయకుండా మిగిలిపోయిన ఫార్మాలిటీస్.

అరవింద్ ఫోన్‌చేసి అడిగాడు కాస్త మొహమాటంగా. 'మీకిష్టమయితే ముందు పరిమళని పంపించేయండి. ఒకటి రెండు నెలల్లో సోనాకి వీసా రాగానే నేను వచ్చి తీసుకువెళతాను' అని.

పెద్దవాళ్ళు ఆలోచనలోపడ్డారు. పాపం కొత్తగా పెళ్ళయిన జంట. ఈ కాన్పువల్ల ఏడాది తిరక్కుండా ఏడాది ఎడబాటు. ఇంకో కారణమేమిటంటే- గాలి మారితే పరిమళ ఆరోగ్యం మరింత తొందరగా బాగవచ్చునని.

మరి సోనా? కమలమ్మ ఉందిగా! ఆ ఇంట్లో అందరికీ అంత భరోసా ఏర్పడిపోయింది కమలమ్మంటే.

పరిమళ భర్త దగ్గరికి వెళ్ళిపోయింది. రెండునెలలు చాలనుకున్న సోనా వీసా రావటానికి నాలుగు నెలలు పట్టింది. పని ఒత్తిడి తీర్చుకుని అరవింద్ రావాలనుకునే టప్పటికి మరో రెణ్నెల్లు గడిచిపోయాయి.

ఈ లోపల పరిమళ మళ్ళీ గర్భవతి అయింది. మార్నింగ్ సిక్‌నెస్, నీరసం మామూలే. ఆపైన సోనాని ఇంకా కొన్నాళ్ళు ఇక్కడే ఉంచటం మంచిదన్న నిర్ణయానికి రావటం... ఆ తర్వాత డెలివరీ, ఆ తర్వాత ఇద్దరు చంటిబిడ్డలతో ఎంత కేర్‌టేకర్ని పెట్టుకున్నా మెయిన్‌టెయిన్ చేయటం కష్టమవుతుందేమోనన్న అనుమానం... అంతకన్నా ఇక్కడ కమలమ్మ ఒడిలోనే ఇంకొంతకాలం పెరగనీయటం మంచిదనుకోవటం... ఈ లోపల అరవింద్ చేస్తోన్న ప్రాజెక్ట్ పూర్తయి, వాళ్ళే ఇండియాకు వచ్చేసేటట్టున్నారనుకోవడం... ఇలా ఏవేవో కారణాలు. దానాదీనా సోనా అయిదేళ్ళు నిండేదాకా తాతగారింట్లోనే ఉండిపోయింది.

ఈ అయిదేళ్ళూ సోనా పెంపకంలో కమలమ్మ తనువూ మనసూ తరించిపోయాయి. ఆ పాప పెరుగుదలలో ప్రతి అడుగూ ప్రతి అంశం మనసారా అనుభవించింది. ఆస్వాదించింది.

సోనా మొట్టమొదటిసారి బోర్లా పడినప్పుడూ, తనంతట తానుగా కూర్చున్నప్పుడూ, బుడిబుడి అడుగులు తడబడుతూ వేసినప్పుడూ, తొలిసారిగా తనని ముద్దుముద్దుగా 'ఆయమ్మా' అని పిలిచినప్పుడూ... తన సొంతబిడ్డే ఆ విద్దెలన్నీ సాధించుకున్నంతగా మురిసిపోయింది.

సోనాతో గడిపే ప్రతి నిమిషం ఓ కమ్మని కలలా అలరించేది కమలమ్మని. సోనా కోసం చేసే ప్రతి పనీ ఉత్సాహాన్ని రగిలించేది కమలమ్మకి. సోనా నవ్వితే వెన్నెల కురిసినట్టూ, తను నలతగానో కలతగానో ఉంటే ఆకాశానికి మబ్బుపట్టినట్టూ అయ్యేది కమలమ్మ మనసు.

'సోనా...సోనా...సోనా' సోనా ధ్యానంలోనే అయిదేళ్ళు అయిదురోజులుగా గడిపేసింది కమలమ్మ.

★ ★ ★

పరిమళ, అరవింద్ ఇండియా వచ్చారు.

